the ability people
*The wind beneath your wheels*

Society No. 252 of 2007
(Under Societies Registration Act of 2001)

# ప్రెస్ నోట్

దేశంలోనే తొలిసారిగా వికలాంగుల(శారీరక, మానసిక) కోసం నిర్వహిస్తోన్న వీల్ ఛైర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ ప్రోగ్రాంకువిశాఖ వేదిక కానుంది. ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27 న విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ రాజీవ్ గాంధీ ఇండోర్ ఎ.సి స్టేడియంలో వీటిని నిర్వహించనున్నారు. ఇందుకు యు.ఎస్.ఎ.కు చెందిన డబ్ల్యూ.ఎ.డబ్ల్యూ. (వీల్ ఛైర్ అథ్లెట్స్ వరల్డ్ వైడ్),ఈ.ఎస్.సి.ఐ.పి. ( ఎంపవరింగ్ స్పైనల్ కార్డ్ ఇంజూరీ పెర్సన్స్), నేషనల్ ట్రస్ట్ (మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్ మెంట్)లు భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో వీల్ ఛైర్ బాస్కెట్ బాల్, రగ్బీ, ఫుట్ బాల్, టెన్నిస్ వంటి క్రీడల్లో వికాలాంగులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం అమెరికాకు చెందిన వీల్ ఛైర్ ఫుట్ బాల్ ఛాంపియన్, వీల్ ఛైర్ బాస్కెట్ బాల్ కోచ్, వీల్ ఛైర్ అథ్లెటిక్స్ వరల్డ్ వైడ్ అధ్యక్షుడు పీటర్ హ్యూగ్స్,నేషనల్ ట్రస్ట్ కు చెందిన స్వచ్ఛంద కార్యకర్త అమెరికావాసి మైఖల్ రోసెన్ క్రెచ్ లు పాల్గొని స్వయంగాకోచింగ్ ఇవ్వన్నున్నారు. ఇందుకోసం వారు అమెరికానుంచి తీసుకువస్తోన్న అత్యాధునిక స్పోర్ట్స్ వీల్ ఛైర్లపై శిక్షణ ఇవ్వనున్నారు. బాస్కెట్ బాల్, రగ్బీ, ఫుట్ బాల్, టెన్నిస్ లలో శిక్షణనిచ్చే కోచ్ లు వికాలాంగులకు ప్రత్యేకించి ఏవిధంగా తర్ఫీదునివ్వాలో వివరిస్తూ వారికోసం కోచింగ్ క్లినిక్ నిర్వహించనున్నారు. అలాగే ఆయా క్రీడాంశాల్లో ఎగ్జిబిషన్ గేమ్స్ కూడా నిర్వహించనున్నారు. వికాలాంగుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి వారికి ఈ రంగంలో వుండే రాణింపును బలపరచాలన్నదే తమ ఉద్దేశమని ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ పాత్రో తెలిపారు. శారీరకంగా, మానసింకంగా వారికుండే లోపాన్ని మరిచిపోయేలా చేసి సమాజంలో తామెవ్వరికీ తీసిపోమని నిరూపించే క్రమంలో ఈ శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఔత్సాహికులైన వికలాంగులు ఎవ్వరైనా ఈ శిక్షణను ఉచితంగా పొందవచ్చని ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ ప్రకటిస్తోంది. అంతర్జాతీయ వికలాంగుల ఆటలపోటీలకు భారతదేశం నుంచి సుశిక్షితులైన క్రీడాకారుల జట్టును తయారు చేయాలన్నదే తమ సంకల్పంగా ఆ సంస్థ పేర్కొంది. ఈ నేపధ్యంలో తాము చేపట్టే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని మా ఈ ప్రయత్నానికి తోడ్పాటునందించాలని కోరుతున్నాము. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్ : 8500365736.

మాచిరునామా : ది ఎబిలిటీపీపుల్,

శశిరాజ్ ప్యాలెస్, డోర్ నెంబర్49-27-10, మధురానగర్, నియర్ సీతమ్మపేట జంక్షన్,

విశాఖపట్నం-16.